


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 370 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ బుధవారం ఆగస్టు 13 2025

# అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష

**-అమరావతి పనులు రికార్డు సమయంలో పూర్తి కావాలి:**

**-మొత్తం రూ. 81,317 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ప్రతిపాదన**

**-ఇప్పటికే రూ. 50,552 కోట్ల పనులకు టెండర్లు పూర్తి**

**-సమీక్షకు హాజరైన మంత్రి నారాయణ, ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లు**

**-భవనాలు, రోడ్లు, వరద నియంత్రణ పనులపై చర్చ**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను రికార్డు సమయంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై మంగళవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. రాజధాని నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని, పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు సీఆర్డీఏ, ఏడీసీకి చెందిన ఉన్నతాధికారులు, నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు హాజరయ్యారు. రాజధాని నిర్మాణంలో ఎదురవుతున్న సవాళ్లు, పనుల ప్రస్తుత దశపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. అమరావతిలో చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. రాజధానిలో మొత్తం రూ. 81,317 కోట్ల విలువైన పనులను చేపట్టాలని సీఆర్డీఏ ప్రతిపాదించగా, ఇప్పటివరకు రూ. 50,552 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ప్రధానంగా భవన



నిర్మాణాలు, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్పీఎస్) పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రధాన రహదారులు, దక్షుల వంటి ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులతో పాటు వరద నియంత్రణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు పనుల్లో వేగం పెంచి, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# అమరావతిలో నేడు బసవతారం ఆసుపత్రికి శంకుస్థాపన

**-అమరావతిలో బసవతారకం ఆసుపత్రికి 21 ఎకరాల కేటాయింపు**
**-శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకానున్న బాలకృష్ణ, కుటుంబ సభ్యులు**
**-తొలి దశలో 300 పడకల సామర్థ్యంలో ఆసుపత్రి నిర్మాణం**

అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి రేపు శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు - అనంతవరం గ్రామాల మధ్య ఈ ఆసుపత్రిని నిర్మించబోతున్నారు. బసవతారకం ఆసుపత్రి కోసం 21 ఎకరాల భూమిని సీఆర్డీయే కేటాయించింది. రేపు ఉదయం 9.30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే, బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. అమరావతి బసవతారకం ఆసుపత్రిని తొలి దశలో 300 పడకల సామర్థ్యంతో నిర్మించనున్నట్టు సమాచారం. ఆ తర్వాత దీన్ని వెయ్యి పడకలకు విస్తరించనున్నారు. వాస్తవానికి 2014-19 మధ్య కాలంలోనే అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అప్పట్లోనే ప్రభుత్వం ఆసుపత్రికి భూమిని కేటాయించింది. అయితే 2019లో వైసీపీ



విజయం సాధించడంతో ఆసుపత్రి నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి ప్రభుత్వం స్థలం కేటాయించడంతో... ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని భావిస్తున్నారు.

# పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచింది -: మంత్రి లోకేశ్

**-పులివెందులలో 30 ఏళ్లలో తొలిసారి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేశారన్న లోకేశ్**
**-భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం ప్రజాస్వామ్యం కాదని హితవు**
**-ఓటు హక్కు వినియోగించుకున్న పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్**



పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ జరిగింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందులలో ఈసారి జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని తెలిపారు. దశాబ్దాల తర్వాత పులివెందుల ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వ్యాఖ్యానించారు.

గత 30 సంవత్సరాలుగా పులివెందులలో భయానక వాతావరణం ఉండేదని, కానీ ఈ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయడం గొప్ప మార్పుకు సంకేతమని లోకేశ్ పేర్కొన్నారు. స్వేచ్ఛగా ఓటు వేసిన పులివెందుల ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

వైసీపీ వైఖరిని ఎండగడుతూ, "వైసీపీ మూర?త్వానికి మరణం లేదని మరోసారి రుజువైంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలను సక్రమంగా నిర్వహించడమే తప్ప, ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం కాదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిందని, ప్రస్తుతం ప్రజలు నిర్భయంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించగలుగుతున్నారని లోకేశ్ పేర్కొన్నారు

# జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారు: అంబటి రాంబాబు

**-అనేక ఖాళీలుంటే... పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలు మాత్రమే పెట్టారన్న అంబటి -బయటి వ్యక్తులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారని ఆరోపణ**
**-చరిత్రలో ఇంత దారుణమైన ఎన్నికలను చూడలేదని వ్యాఖ్య**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం ముందు వైసీపీ నేతలు ధర్నాకు దిగారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఈసీకి వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ... చరిత్రలో ఇంత దారుణమైన ఎన్నికలను తన చరిత్రలో చూడలేదని అన్నారు. ఓటర్ల పోలీసుల కాళ్లు పట్టుకుని వారి ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడాల్సి వస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం ఖాళీ స్థానాల్లో కాకుండా... కేవలం పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మాత్రమే ఎన్నికలు పెట్టారని... ఈ స్థానాల్లో గెలిచి జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఓటరు స్లిప్పులను లాక్కొని, వాళ్ల మనుషులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారని అంబటి విమర్శించారు. గతంలో నంద్యాలలో ఇలాగే చేసి గెలిచారని చెప్పారు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులతో దొంగ ఓట్లు వేయించి గెలవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రజాప్రతినిధులను కూడా ఇళ్ల నుంచి బయటకు రానివ్వడం లేదని మండిపడ్డారు. అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయని ఎలక్షన్ కమిషన్



కు ఫిర్యాదు చేశామని తెలిపారు. టీడీపీ, ఈసీ, పోలీసులు కలిసిపోతే చేసేదేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ దుర్మార్గాలను అర్థం చేసుకుని ప్రజలు సమాధానం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు

# పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి మళ్లీ జరపాలి: జగన్ డిమాండ్

**-పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తీవ్ర అక్రమాలు జరిగాయన్న జగన్**
**-అధికారాన్ని దుర్వినియోగం చేసి చంద్రబాబు రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణ**

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఈ రోజు ఒక బ్లాక్ డే అని వ్యాఖ్య

పులివెందుల నియోజకవర్గంలోని ఒక చిన్న జడ్పీటీసీ సీటును లాక్కునేందుకు, రాజంపేటలో మరో చిన్న ఒంటిమిట్ట జడ్పీటీసీ సీటును బలవంతంగా చెరబట్టేందుకు ఒక గూండా మాదిరిగా చంద్రబాబు అరాచకాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారంటూ వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని రౌడీల రాజ్యం దిశగా నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగంచేస్తూ, అధికారులను చెప్పుచేతల్లోకి తీసుకుని, పోలీసులను వాడుకుని, ఈ ఎన్నికను తీవ్రవాదుల మాదిరిగా హైజాక్ చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా గాయపరిచిన ఈరోజు నిజంగా ఒక బ్లాక్ డే అని జగన్ అభివర్ణించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేయాలని, కేంద్ర బలగాల ఆధీనంలో తిరిగి ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు.

పోలీసుల సాయంతో రిగ్గింగ్

చంద్రబాబు ప్రభుత్వం క్షుద్ర రాజకీయానికి తెరలేపిందని జగన్ విమర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఓటర్లకు దూరంగా మార్చారని ఆరోపించారు. "నిన్న రాత్రి నుంచే బయట ప్రాంతాలకు చెందిన వందలాది మంది టీడీపీ కార్యకర్తలు గ్రామాల్లోకి చొరబడి, తెల్లవారుజాము నుంచే బూత్‌లను ఆక్రమించుకున్నారు. మా ఏజెంట్లపై, మహిళలపై దాడులు చేసి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి తరిమికొట్టారు. ఓటర్ల నుంచి స్లిప్పులు లాక్కుని దొంగ ఓట్లు వేయించారు," అని జగన్ వివరించారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులే టీడీపీ నేతల అక్రమాలకు దగ్గరుండి కాపలా కాశారని, డీఐజీ కోయ ప్రవీణ్ వంటి అధికారులు ఈ అక్రమాలను ప్రోత్సహించారని ఆయన ఆరోపించారు.

పాలనలో విఫలమయ్యే ఈ అరాచకాలు

తన 15 నెలల పాలనలో చంద్రబాబు అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారని, ప్రజల మద్దతు కోల్పోయారనే భయంతోనే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలను నాశనం చేశారు. విద్యార్థులకు ట్యాబులు, విద్యా దీవెన వంటి పథకాలను రద్దు చేశారు. కరెంట్ ఛార్జీల బాదుడు, ఇసుక, మట్టి, లిక్కర్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. ఇలాంటి పాలన చేస్తున్న చంద్రబాబుకు



ప్రజలు ఎందుకు ఓట్లు వేస్తారు? ఆ నమ్మకం లేదు కాబట్టే ఈ అరాచకాలకు దిగారు," అని ఆయన అన్నారు.

ఎన్నికలు రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలి

రెండు చిన్న జడ్పీటీసీ స్థానాల కోసం ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏముందని జగన్ ప్రశ్నించారు. 2017 నంద్యాల ఉప ఎన్నికలో కూడా ఇలాగే అక్రమాలు చేసి గెలిచినా, ఏడాదిన్నర తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీని చిత్తుగా ఓడించారని గుర్తుచేశారు. పులివెందుల ప్రజలు కూడా భవిష్యత్తులో చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ ఎన్నికల అక్రమాలపై తమ వద్ద ఉన్న ఆధారాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ అన్యాయాన్ని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు

# సింహాచలం శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదంకు 36 సంవత్సరాలు

అక్షర విజేత సింహాచలం:: ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారు దేవస్థానం సింహాచలం లొసుమారు 36 సంవత్సరాలుగా,అన్నిధానాల కంటే అన్నదానం శ్రేష్ఠమని ‘. అందునా భగవంతుడి సాన్నిధ్యంలో భక్తుల ఆకలి తీర్చడంకోసం అన్న ప్రసాదాన్ని అందించడం మరింత పుణ్యమని నమ్మకంతో నిత్యాన్నదాన పథకాన్ని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానము లోనూ అమలుచేస్తున్నారు,

1989 ఆగస్టు 14న తొలి సారి దేవాలయ ఉద్యోగులు రూ.50 వేలు విరాళంగా సమర్పించి, స్వామి వారి నిత్యాన్న ప్రసాదానికి శ్రీకారం చుట్టారు,ఈ కార్యక్రమానికి అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి జీవీ నరసింహమూర్తి వారి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు,ఆనాటి నుండి ఒక మహత్తరమైన యజ్ఞం ఆరంభమైంది,అదే స్వామివారి “నిత్య అన్నప్రసాద పథకం”.1989 ఆగస్టు 14న, అప్పటి దేవస్థానం ఉద్యోగులు తమ భక్తి భావంతో , తొలి విరాళంగా ?50,000 సమర్పించారు,ఆ చిన్న విత్తనం కాలక్రమేణా ఒక వట వృక్షంగా మారిందన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం, కోట్ల రూపాయల విరాళాలు, వాటిపై వచ్చిన వడ్డీతో ఈ పథకం నిరాటకంగా సాగుతుంది,ప్రతీ రోజూ భక్తుల కడుపు తృప్తిగా నింపే ఈ మహా సేవ, కాల గమనంలో ఎన్నో దశాబ్దాలు దాటింది. రుచి, నాణ్యత, సేవా తపన ఇవే ఈ పథకానికి గుర్తింపు తెచ్చాయి, భక్తులు ఎప్పుడూ సింహాచలం అన్నప్రసాదం గురించి ఒకే మాట చెబుతారు రుచిగా ఉంది, ప్రేమగా అందిస్తున్నారు,అని ఇటీవలి కాలంలో ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వేంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో, స్వామివారి నిత్యాన్న ప్రసాదం భక్తులకు మరింత తృప్తిని ఇవ్వడంతో విరాళాల



ప్రవాహం మరింత వేగం పుంజుకుంది,

ఈ పథకాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఆలయ అనువంశిక ధర్మకర్త కేంద్ర మాజీ మంత్రి గోవా రాష్ట్రం గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు సూచనల మేరకు పరిసరాల పరిశుభ్రత, ఆధ్యాత్మిక వాతావరణం ప్రతిబింబించేలా దృష్టిసారించారు,2024-25 ఆర్థిక సంవత్సరానికి, డిపాజిట్ మొత్తం ? 36,45,41,720.00 లక్షలు చేరిందని.దీనిపై వచ్చే వడ్డీ 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి గాను. ? 2,09,33,275 కోట్ల రూపాయలు సమకూర్చబడిందని ఈ వడ్డీ తో మాత్రమే స్వామివారి నిత్యాన్న ప్రసాదం పథకం నిరాటంకంగా, విజయవంతంగా కొనసాగుతోందదని ఆలయ ఈవో వేంద్ర త్రిలనాధరావు తెలిపారు,

దేవాలయ రికార్డుల ప్రకారం స్వామి వారి నిత్య అన్నప్రసాద పథకం ప్రారంభించినప్పటి నుంచి ? 10 లక్షలు లేదా అంతకు మించి 5 గురు దాతలు రూ.లక్ష లేదా అంతకుమించి విరాళం సమర్పించిన వారు 1217 మంది దాతలు ఉన్నారని ప్రతీ రోజూ వేలాదిమంది భక్తులు సింహాచలం అన్నప్రసాదాన్ని స్వీకరించి తమ ఆకలిని, తృప్తిగా నింపుకుంటున్నారని ఈఓ తెలిపారు,ఈ ఏడాదిలోనే సుమారు పది లక్షలకు పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారని ఆలయం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు తెలిపారు, ఈ విజయగాథలో సహాయ కార్యనిర్వాహణ అధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి పాలూరి నరసింగరావు సీనియర్ సహాయకులు రేవతి , సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారన్నారు,

వారి పర్యవేక్షణలో, ప్రతి రోజూ రుచికరమైన, శ్రద్ధగా వడ్డించిన అన్నప్రసాదం భక్తుల చేతికి చేరుతోందని ఆయన చెప్పారు,

ముఖ్య పర్వదినాలు ు వైకుంఠ ఏకాదశి, స్వామివారి కల్యాణం, చందనోత్సవం, గిరి పౌర్ణమి ు వచ్చినప్పుడు, ప్రత్యేకంగా అన్నప్రసాదం ఏర్పాట్లు చేసి, భక్తుల హృదయాలను గెలుచుకుంటున్నారని 1989లో ప్రారంభమైన ఈ యజ్ఞం, 2025 ఆగస్టు 14 కు ,36 ఏళ్లు పూర్తి చేసుకొని, 37వ వసంతంలోకి అడుగుపెడుతున్న సేవా యజ్ఞం దాతల అచంచలమైన సహకారం, భక్తుల విశ్వాసం, సిబ్బంది శ్రమ ు ఈ మూడు కలిసి, సింహాచలం నిత్య అన్నప్రసాదం ఒక శాశ్వతమైన భక్తి చరిత్రగా నిలిచాయని అన్నారు,

దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు

36 ఏళ్లుగా నిరాటకంగా కొనసాగుతున్న ఈ మహాసేవలో భాగమైన ప్రతి దాతకు ఆలయం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## మెరుగైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రతి విద్యార్థి అవకాశాలను సద్వినియోగపరుచుకుని మరొక పదిమందికి భవిష్యత్తును కల్పించే విధంగా విద్యాభ్యాసం చేయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రత్తిపాడు 3ఎఫ్ స్వాభిమాన్ యాజమాన్యం మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థిని విద్యార్థులు పదిమందికి సి.ఆర్.ఆర్ నిధుల నుండి ఐదు లక్షల 61 వేల రూపాయల ఆర్థిక సహాయం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతి మీద అందించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థులను ప్రగతి పథంలో నడిపేందుకు 3ఎఫ్ స్వాభిమాన్ యాజమాన్యం అందిస్తున్న సహాయాన్ని చిరకాలం గుర్తుపెట్టుకోవాలని తద్వారా వేరొకరకు సహాయం దొరుకుతుందని సూచించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ జనార్ధన్, ఫంక్షనల్ ఇంచార్జ్, వేమల శ్రీనివాస్, %ఎంతీ% అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, పాలూరి వెంకటేశ్వరరావు, దాసరి అప్పన్న, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: స్వాతంత్ర దినోత్సవాన్ని పుర ష్కరించుకుని ప్రతి ఇంటి పైన జాతీయ జెండా రెపరెపలాడాలని ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర దినోత్సవ సన్నాహాలలో భాగంగా మంగళవారం పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర యోధుల త్యాగఫలంగా మనం స్వతంత్రాన్ని అనుభవిస్తున్నామని దేశ పౌరులుగా దేశ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ర్యాలీలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ హౌసింగ్ బోర్డు కూడలిలోని ఎస్వీ రంగారావు విగ్రహం నుంచి పోలీస్ ఐలాండ్ వరకు సాగింది. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురువేయాలని దేశ ఐక్యతను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే కోరారు.

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు.





అక్షర విజేత అరకులోయ.

అల్లూరి సీతారామ రాజు జిల్లా అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన మండల కేంద్రంలోని వివిధ విద్య సంస్థల్లో మత్తు పదార్థాలు గంజాయి పై మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ఆర్ ఐ టి ఐ కాలేజ్, విద్యార్థులతో గంజాయి పై అవగాహన సమావేశం ఆయన నిర్వహించారు. హాయ్ అన్న మాట్లాడుతూ యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటే సూచించారు. యువత మత్తు పదార్దాలకు దూరంగా ఉంటూ స్పోర్ట్స్ లోన చదువులో న రాణించాలని పిలునిచ్చారు. అలాగే కాలేజీల్లో ఈగల్ టీంలు ఏర్పాటు చేస కి వాళ్ళు కూడా చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలైనవారుంటే వాళ్లని డి అడిక్షన్ సెంటర్ కు పంపించి వాళ్ళని దాని నుండి విముక్తులు చేయడానికి పోలీస్ వారు కృషి చేస్తారనీ, జిల్లా మొత్తంలో కూడా గంజాయి పంటకి బదులుగా ఆల్టర్నేట్ క్రాప్సుపై కూడా ప్రభుత్వ సహాయం తో సప్లయ్ చేస్తామని, యువత అంతా మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్తుని నిర్మించుకోవాలని కానీ ఇటువంటి వాటి జోలికి పోకుండా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెబుతూ యువత మంచి ప్రయోజకులు అవ్వాలని సూచించారు. ఈ మీటింగ్ లో స్థానిక ఎస్సై జి. గోపాలరావు డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్, ఐటిఐ కాలేజ్ టీచర్సు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ సెల్‌లో వినతుల స్వీకరణ



అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి : స్థానిక టీడీపీ సెంట్రల్ ఆఫీస్ గ్రీవెన్స్ సెల్‌లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మంగళవారం జరిగిన ఈ సందర్భంగా ఆయా సమస్యల పరిష్కారం కోసం అధికారులతో చర్చించారు. ప్రజలు అందించిన లేఖలు, వినతులను బట్టి వారి సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను సూచించారు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు అధికారులు నిరంతరం సహకరించడం పట్ల ఉండవల్లి శ్రీదేవి హర్షం వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రజలు అందించిన సమాచారం ఆధారంగా చర్యలు తీసుకున్నారు.

## ఎ.పి యువజన విభాగం

## వర్కింగ్ ప్రెసిడెంట్ గా అధీప్ రాజ్



అక్షర విజేత. పెందుర్తి:: ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ సీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అధీప్ రాజ్ ని అధిష్టానం నియమించింది,ఈ మేరకు మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని అధీప్ రాజ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



## రాష్ట్ర అధ్యక్షుడు ని కలిసిన జిల్లా అధ్యక్షుడు

అక్షర విజేత. విశాఖ బ్యూరో:: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు కే కే రాజు మంగలవారం మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా జిల్లాలో పార్టీకి సంబంధించిన పలు విషయాలు పై చర్చించారు.

## అమూల్యమైన సేవలకు ఆపన్న హస్తం

### నిరంతరం ప్రజా రక్షణకై పాటుపడే పోలీస్ సిబ్బందికి అండగా ఉంటాం

### - పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జెవి.సంతోష్



అక్షర విజేత పల్నాడు జిల్లా

మాచవరం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ది. జూన్2..2025 వ తేదీన అనారోగ్య కారణాల వలన మరణించిన హెచ్ సి - 3435.కె.రమేష్ బాబు . ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకొనుటకై కె. రమేష్ బాబు భార్య అయిన తేజస్వి కి 1,00,000/- ల చెక్కును పోలీస్ అసోసియేషన్ తరుపున చేయూత చెక్కును అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీజె వి సంతోష్ తో పాటు పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు టీ.మాణిక్యాల రావు పాల్గొన్నారు.

## తుపాకుల రాములమ్మ పార్ధివదేహాన్ని, నివాళులార్పించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావ

అక్షర విజేత చిలకలూరిపేట

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దాసరి సాధికార సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావుతల్లి అయినా తుపాకుల రాములమ్మ ఈరోజు స్వర్గస్తులైనారు. చిలకలూరిపేట పట్టణం, దాసరి కాలనీ లోని వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులార్పించి, అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావలి



## విద్యార్థి దశలోనే సాంకేతికతపై పట్టు సాధించాలి




అక్షర విజేత. పెందుర్తి:: చదువుకునే దశలోనే విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని నూతన ఆలోచనలతో సొంతంగా స్టార్టప్ కంపెనీలను పెట్టే స్థాయికి ఎదగాలని బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ పట్నాయక్ అన్నారు,కళాశాల ప్రాంగణంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆద్వర్యంలో మంగళవారం కళాశాలల విద్యార్దులకు నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీధర్ పట్నాయక్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు రోజురోజుకు అప్డేట్ అవుతున్న సాంకేతికతపై అవగన పెంచుకోవాలని సూచించారు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నాలెడ్జ్, నూతన ఆలోచనలు ఎవరి సొత్తు కాదని, ఆలోచన విధానం, కృషి, పట్టుదల ఉంటే ప్రతీ విద్యార్థి ఏదో ఒక స్టార్టప్ కంపెనీని పెట్టగలరని అన్నారు,కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శివ ప్రసాద్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధులు మాధురి, దుర్గాప్రసాద్, అమూల్య, శ్రావణ్ కుమార్, ఆనంద్, నూర్జహాన్, భవాని, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కామేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్దులు పాల్గొన్నారు.

## గణపవరం లో మద్యం మత్తులో వివాదం

## వైన్స్ షాప్ వద్ద చెలరేగిన ఘర్షణలు

అక్షర విజేత గణపవరం

స్పిన్నింగ్ మిల్లు లో పని చేసే ఉత్తమ్ రౌత్ పై దాడి చేసిన గణపవరం రాజీవ్ కాలనీ వాసులు

ఉత్తమ్ రౌత్ కు తీవ్ర గాయాలు... చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు నాదెండ్ల పోలీసులు ను ఆశ్రయించిన భాదితులు... దాడి చేసి గాయపర్చిన గణపవరం రాజీవ్ కాలనీ వాసులు పై కేసు నమోదు

చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడుఉత్తమ్ రౌత్



# ర్యాగింగ్ భూతాన్ని తరిమేద్దాం.
# స్నేహభావాన్ని పెంపొందిద్దాం

**పల్నాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ తరపున జిల్లాలోని స్కూల్స్ మరియు కళాశాలలో ఈరోజు ర్యాగింగ్ నిరోధకం, మాదక ద్రవ్యాల నిర్మూలన,రోడ్ సేఫ్టీ,సైబర్ క్రైమ్స్,మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.బి**

అక్షర విజేత పల్నాడు జిల్లా

ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మాట్లాడుతూ... ర్యాగింగ్ అనేది మానవత విలువలను చెరిపేసి, వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే మానవతా వ్యతిరేక చర్య. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల ఆత్మవిశ్వాసం దెబ్బతినడమే కాకుండా, వారిపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని తెలిపారు.విద్యార్థులందరికీ ర్యాగింగ్ కు వ్యతిరేకంగా చట్టపరమైన వివరాలు, శిక్షల గురించి తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు ఒకరిపట్ల మరొకరు స్నేహపూర్వకంగా, బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు. పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ విభాగం తరఫున, విద్యాసంస్థల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడటమే లక్ష్యంగా ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఏదైనా విద్యాలయాల్లో ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడుతుంటే వెంటనే అటువంటి సమాచారాన్ని స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ, డయల్ 112 కి గానీ తెలియపరచాలని సూచించారు.మాదక ద్రవ్యాల వినియోగం – మానవ మనుగడకు హానికరం

మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అందువలన ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని సూచించారు.

కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన నడవడిక తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నట్లు తెలిపారు.

వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని వారు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు



అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర ప్రవృత్తి వైపు మళ్ళీ నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.

కావున తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పోలీసు అధికారులు తెలిపారు.

మీ పరిసరాలలో గంజాయి మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదర సమాచారాన్ని దగ్గరలోని పోలీసు వారికి కానీ 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని తెలియజేయాలని తెలిపారు

రోడ్డు భద్రతా నియమాలను పాటించండి

రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పిస్తూ..

ట్రాఫిక్ సిగ్నల్స్, చిహ్నాల అర్థం చెప్పడం జరిగింది.

హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం పై అవగాహన కల్పించడం జరిగింది.



ఓవర్ స్పీడ్, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వచ్చే ప్రమాదాలు గురించి వివరించడం జరిగింది.

పాదచారుల భద్రత, జీబ్రా క్రాసింగ్ వాడకం గురించి వివరించడం జరిగింది.

అదేవిధంగా మైనర్లు ఎట్టి పరిస్థితులలో డ్రైవింగ్ చేయరాదని పిల్లలపై ఉన్న మమకారంతో ఎవరు వాహనాలను ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు.

సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ ....

డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్స్, కేవైసీ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, బ్యాంకు ఖాతాల ఓటీపీలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని, తెలియని లింకులపై క్లిక్ చేయరాదని తెలియజేశారు.

ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 193 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ %ఎఎవతీఎతీఱఎవ.స్రశీజ.ఱఅ శ్రీశీ% బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు.



స్థానిక పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలని చెప్పారు.

గౌరవమే మన సంస్కృతి – వేధింపులు కాదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బాలికల మరియు మహిళల భద్రత కొరకు శక్తి యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

ఈ యాప్ మహిళల మరియు బాలికల భద్రత కొరకు ప్రత్యేకంగా రూపొందించినట్లు, అత్యవసర సమయంలో మహిళలు శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ యొక్క వినియోగం గురించి తెలియజేశారు.

శక్తి యాప్ ఉపయోగాల గురించి బాలికలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం కొరకు శక్తి బృందాలు స్కూలు మరియు కాలేజీలలో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు

## కాలానుగుణంగా యువత తమ ప్రతిభాపాటవాలు మెరుగుపరుచుకోవాలి : ప్రత్తిపాటి

**- గతంలో ఐటీని ప్రోత్సహించిన మన ముఖ్యమంత్రి..ఇప్పుడు ఏఐ..క్వాంటమ్ కంప్యూటింగ్ ను ప్రమోట్ చేస్తున్నారు : ప్రత్తిపాటి.**

**- గ్రామీణ యువత ఆత్మన్యూనతను వీడి.. లక్ష్యసాధన దిశగా వడివడిగా అడుగులేస్తే అనుకున్నది సాధించగలరు : ప్రత్తిపాటి**

**- కంపెనీలు..పరిశ్రమలు గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : ప్రత్తిపాటి**

**- రాష్ట్రస్థాయి జాబ్ మేళాను ప్రారంభించి యువతను ఉద్దేశించి మాట్లాడిన మాజీమంత్రి.**







అక్షర విజేత చిలకలూరిపేట

గ్రామీణ యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని... విద్యతో పాటు ఇతర ప్రతిభాపాటవాలు పెంచుకుంటేనే యువత తాము అనుకున్నరంగాలలో రాణించగలరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. రూరల్ మండలం మద్దిరాలలోని సాధినేని చౌదరయ్య కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి యువతీయువకుల్ని ఉద్దేశించి మాట్లాడారు.పరిస్థితులకు తగినట్టు ప్రతిభను పెంపొందించకోవడంలో తెలుగువారే ముందుంటారు

ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఎంతో ముందుచూపుతో ఐటీ రంగాన్ని ప్రోత్సహించి, తెలుగు యువత అపారమేధస్సును ప్రపంచానికి పరిచయం చేశారని, ఇప్పుడు ఆయనే ఏ.ఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్), క్వాంటమ్ కంప్యూటింగ్, ఇతర సాంకేతికతను ప్రోత్సహిస్తున్నారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వేగంగా మార్పుల్ని గమనించి తమలోని ప్రతిభను మెరుగుపరుచుకోవడంలో తెలుగువారిదే అగ్రస్థానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రపంచంలో భారతీయులకు ఒకప్రత్యేక గౌరవమర్యాదులన్నాయని, వారిలో తెలుగువారికి మరింత గుర్తింపు లభిస్తుందంటే కారణం.. మన మేధస్సు..మనల్ని సమర్థంగా తయారుచేసే నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**గ్రామీణ యువత నైపుణ్యాలు పెంచుకొని లక్ష్యసాధన దిశగా సాగాలి**

గ్రామీణ ప్రాంత యువత ఆత్మన్యూనతకు లోనుకాకుండా.. తమకునచ్చిన రంగంలో రాణించే దిశగా తగిన శిక్షణ తీసుకోవాలని, ఆంగ్లంపై పట్టుపెంచుకోవడం ఎవరికీ



కష్టంకాదని, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడితే అందరూ మెరికల్లా తయారవుతారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఉద్యోగం రావడంలేదన్న నిరాశానిస్పృహలు వీడి.. యువత లక్ష్యసాధన దిశగా వడివడిగా అడుగులేయాలన్నారు. కసి..పట్టుదల... లక్ష్య సాధన ఉంటే గ్రామీణ యువత ఏదైనా సాధించగలదని ప్రత్తిపాటి తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీలు కూడా అభ్యర్థుల ఎంపికలో గ్రామీణ యువతకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే కొన్ని నెలలు వారికి సరైన శిక్షణ ఇచ్చి, వారితో పనిచేయించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సాధినేని హనుమంతరావు, డైరెక్టర్ శివప్రసాద్, ఎంఈవో నరసింహారావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా





రవి, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మాలెంపాటి సుబ్బారావు, గట్టినేని రమేష్, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా నైపుణ్యాధికారి ఈ.తమ్మజీరావు, ఆడిషన్ అధికారి రామాంజనేయులు, కోఆర్డినేటర్ సురేష్ తదితరులున్నారు.



## మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమం

అక్షర విజేత నాదెండ్ల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం నాదెండ్ల గ్రామంలో ఈరోజు మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాదెండ్ల మండల సహకార బ్యాంకు అధ్యక్షులు నల్లమోతు హరిబాబు మరియు నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ పాల్గొని ఆయిల్ ఫామ్ తోటలు వేయడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని కంపెనీ వారే ఉచితంగా మొక్కలు ఇవ్వడం వల్ల రైతుకి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు అలానే ఉపాధి హామీ పథకానికి ఈ ప్లాంటేషన్ అనుసంధానం చేయటం వల్ల రైతులకు ఆర్థిక భారం తాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిని విజయలక్ష్మి మరియు నాదెండ్ల గ్రామ రైతులు పాల్గొన్నారు

## మధ్య విక్రయిస్తున్న మహిళను అదుపులోకి తీసుకున్న డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సేంజ్ అధికారులు

అక్షర విజేత జీలుగుమిల్లి

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు ,ఏలూరు జిల్లా వారి సంయుక్త ఆదేశాల మేరకు సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్త ల ప్రకారం జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల , జీలుగుమిల్లి మండలం పాలచర్ల రాజవరం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న ఒక మహిళ ను అదుపులోనికి తీసుకుని ఆమె వద్ద నుంచి 11 మద్యం సీసాలను స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినామని మరియు గ్రామంలో అక్రమ మద్యం అమ్మకములు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేసినామని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు ఈ దాడులలో ఎసై ఎస్ ఎన్ ఎస్ సుబ్రమణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు

# హర్ ఘర్ తిరంగా.. భారతదేశ కీర్తిప్రతిష్ఠలు. శక్తిసామర్థ్యాలకు ప్రతీక : ప్రత్తిపాటి



- చిలకలూరిపేట పట్టణ వీధుల్లో కోలాహాలంగా సాగిన తిరంగా ర్యాలీ
- యువతతో కలిసి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి
- బలమైన నాయకత్వంతోనే దేశమైనా.. రాష్ట్రమైనా సుస్థిర ప్రగతి సాధించగలవు : ప్రత్తిపాటి.
- ప్రధాని మోదీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిభాసామర్థ్యాలు, నాయకత్వ పటిమే అందుకు నిదర్శనం : ప్రత్తిపాటి















అక్షర విజేత చిలకలూరిపేట
బలమైన, సమర్ధవంతమైన నాయకత్వంతోనే దేశమైనా...రాష్ట్రమైనా సుస్థిరప్రగతిని సాధించగలవని, అందుకు ప్రబల నిదర్శనం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల సమర్థవంత పాలన, నాయకత్వపటిమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలకలూరిపేట పట్టణ వీధుల్లో 350 అడుగుల భారీ జాతీయ జెండాతో యువత జయజయ ధ్వానాలతో కోలాహాలంగా సాగిన తిరంగా ర్యాలీని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**భారత్ సహకారం లేకుండా ఏ దేశం మనుగడ సాగించలేదు**

దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ పిలుపుమేరకు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ ప్రతి భారతీయుడు గర్వించే కార్యక్రమమని, దేశ కీర్తిప్రతిష్ఠలు...శక్తిసామర్థ్యాలకు ఇది గొప్ప ప్రతీకని ప్రత్తిపాటి చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వమైన భారతజాతి మొత్తం మోదీ నాయకత్వంలో ఒకే మాటపై నిలిచి ఉందని, దేశం మనకేం చేసిందని కాకుండా.. ప్రతి ఒక్కరూ తాము దేశానికి ఏంచేశామో గుండెలపై చేయి వేసుకొని ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు.
ప్రధాని నాయకత్వంలో భారత్ ఇతర దేశాల ఆర్థికాభివృద్ధిని అధిగమిస్తూ దూసుకుపోవడం భారతీయులు గర్వించాల్సిన విషయమని ప్రత్తిపాటిచెప్పారు. 2028 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో కచ్చితంగా మూడోస్థానానికి చేరుతుందన్న ప్రత్తిపాటి..భారత్ సహకారం లేకుండా ఏ దేశమూ మనుగడ సాగించలేదని తేల్చిచెప్పారు. పొరుగుదేశాలు ఎంతగా కవ్విస్తున్నా.. మోదీ నాయకత్వంలోని భారతావని సంయమనం.. సహనంతో వ్యవహరిస్తోందన్నారు.

**నాయకత్వం బలంగా ఉంటేనే.. దేశం, రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతాయి**

ఎంత బలంగా ఉంటే .. దేశమైనా, రాష్ట్రమైనా అంత త్వరితగతిన అభివృద్ధి చెందుతాయి అనడానికి మోదీ, చంద్రబాబు నాయకత్వాలే ఉదాహరణని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకుల విధ్వంసంతో సర్వంకోల్పోయిన రాష్ట్రాన్ని తిరిగి ప్రగతిబాట పట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అటు కేంద్రంతో, ఇటు ఇతర దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతమవ్వడం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరమన్న ప్రత్తిపాటి, పరిశ్రమలు.. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఏడాది పాలనలోనే ప్రపంచప్రఖ్యాత కంపెనీలు..సంస్థలు రాష్ట్రంవైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న విధానాలతో ముందుకు సాగుతున్నారన్నారు. చంద్రబాబు ముందుచూపు, పనితీరు, ఆలోచనావిధానమే రాష్ట్రానికి ఒక మంచి దశదిశను చూపుతుందన్న ప్రత్తిపాటి, తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలంటే ప్రజలందరూ ముక్తకంఠంతో చంద్రబాబు నాయకత్వానికి జై కొట్టాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.
జగన్ దుర్మార్గపాలనలో ఎంత నష్టపోయారో ప్రజలు ప్రతిక్షణం ఆలోచించాలన్నారు.
తిరంగా ర్యాలీలో యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న ప్రత్తిపాటి.. భారత్ మాతా కీ జై.. మేరా భారత్ మహాన్ .. నినాదాలతో ప్రజలను ఉత్తేజపరిచారు.
కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక, కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బీజేపీ నాయకులు జయరామి రెడ్డి, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జిలు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, వివిధ హెూదాలలో నాయకులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ సిఐ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూరపురాజుపేట మరియు బిళ్ళనందూరు రెవిన్యూ గ్రామాలలో పొలంపిస్తుంది కార్యక్రమం.......

### -వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం సురపురాజుపేట మరియు బిళ్ళనందూరు రెవిన్యూ గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి ఊడ్చే తప్పుడు నారు కొనలు త్రుంచి నాటుకోవాలి అని చెప్పారు ఆ విధంగా చెయ్యటం వలన కాండం తొలుచు పురుగు గుడ్లను అరికట్టవచ్చని చెప్పారు. అలాగే ఎరువులు ఎక్కువగా వాడకూడదు అని చెప్పారు , ఆఖలి దమ్ములో భాస్వరం ఎరువు తప్పకుండా వెయ్యాలి అని చెప్పడం జరిగింది. మెరక భూములలో రాగులు, మినుములు, కందులు సాగు చెయ్యమని చెప్పారు. తొలకరి మినికిట్ మినుములు, వరి పంట గట్లపై సాగు చెయ్యటానికి కందులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని వారికి చెప్పడం జరిగింది. అలాగే రాగి విత్తనాలు 50% సబ్సిడీలో రైతు సేవ క్రేంద్రం నందు అందుబాటులో ఉన్నాయి అని చెప్పడం జరిగింది.
అలాగే వరి పంట సాగు చేసే ప్రతి రైతు పంటల బీమా చేయించుకోవాలని చెప్పారు ఎకరానికి 769/- రూ కట్టి పంటల బీమా మీ సేవ నందు చేయించి కోవాలని చెప్పారు .క్రాప్ లోన్ తీసుకొనే రైతులకు బ్యాంకు వాళ్ళే భీమా చేస్తారు అని చెప్పారు.
కౌలుకి సాగు చేస్తున్న కౌలు రైతులందరూ ఆర్ యస్ కే నందు నమోదు చేయించుకునిసిసిఆర్ సి కార్డు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరి పొలం గట్ల మీద వెయ్యుటకు కందులు విత్తనాలు రైతులకు ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎఈఓ లు జగ్గ అప్పారావు , సురేష్, వివిఎ శివాజీ మరియు గ్రామ నాయకులు మరియు రైతులు ఆత్మ బిటియమ్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ విద్యుత్ వైరు మీద పడిన చెట్టు ను నరికించేది ఎవరు?

అక్షర విజేత జీలుగుమిల్లి
జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామం గన్నవరపు కుంట వెళ్ళే మార్గం మధ్యలో విద్యుత్ వైర్ మీద గత కొద్ది రోజులు క్రితం కురిసిన వర్షాలకు వైరు మీద పడిన చెట్టును నిర్లక్ష్యంతో వదిలేసారు ప్రమాదకరంగా



ఉన్న చెట్టును పంచాయతీ వారు తొలగించడమ లేక విద్యుత్ అధికారులు తొలగించడమా అన్న అయోమయం లో వున్న అటుగానడిచే ప్రజలు. వర్షం వస్తే చెట్టుకు కరెంట్ వచ్చే ప్రమాదం ఉంటుంది అని గ్రహించి చెట్టును తొలగించాలని కోరుకుంటున్నారు

## భారతదేశ ప్రజల ఐక్యత చాటేదే తిరంగ యాత్ర

### -బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ.

అక్షర విజేత. జీలుగుమిల్లి.
భారతదేశ ప్రజల ఐక్యతను ప్రపంచ దేశాలకు సాటి చెప్పేది హర్ ఘర్ తెరంగ్ యాత్ర అని బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జీలుగుమిల్లిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు, కూటమి నాయకులు గ్రామస్తులు తో కలిసి జాతీయ జెండాలతో తిరంగా యాత్రను అంబేద్కర్ విగ్రహం వరకు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, జిల్లా నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉగ్రముకలు పెహల్గామ్ లో ప్రవేశించి హిందువులపై దాడి చేసిన సంఘటన తీవ్ర బాధాకరమని అన్నారు. ఆ దాడికి ప్రతిదాడిగా మోదీ నాయకత్వంలో ఆపరేషన్స్ సింధూర్ నిర్వహించి పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పామని పేర్కొన్నారు.




భారతదేశమంతా ఐక్యతతో ఉందని సాటి చెప్పేందుకే హర్ ఘర్ తిరంగ్ యాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. భారత దేశ ప్రజలు అన్నివేళలా కలిసి ఉంటారని గతంలో చేపట్టిన అనేక కార్యక్రమాలు రుజువు చేసినట్లు వెల్లడించారు. భారతదేశ ప్రధాని మోదీ నాయకత్వంలో తిరంగ్ యాత్ర ఒక ఉద్యమంలా సాగుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ఈ యాత్రలో పాల్గొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేద్దం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతుల లక్ష్మణ్ , బిజెపి సీనియర్ నాయకులు రేపాక గోపాలరావు, కోరుకొండ సూరిబాబు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, భీమిరెడ్డి ప్రసాద్ రెడ్డి, బుగ్గల శివరా, ఉడ శ్రీనివాస్, ఉడ బాలు ,క ళాశాల లెక్చరర్స్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సిపిఐ కార్యాలయం నందు బద్వేల్ కార్యవర్గ సమావేశం

### పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర




అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : బద్వేల్ పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు బద్వేల్ కార్యవర్గ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల 23 నుండి 25 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలో ఒంగోలు పట్టణం నందు జరుగుతున్నాయని ఈ మహాసభలకు ఇంటికి ఒక మనిషి శాఖకు ఒక బండి చొప్పున పార్టీ సభ్యులు పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ మహాసభలు 11 సంవత్సరాలుగా ఈ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి సాగిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పాలకు వ్యతిరేకంగా జరుగుతున్నాయని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కూడా సంపన్న వర్గాలకు కట్టుపెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దతించడానికి ప్రజల సన్నద్ధం కావాలని దేశంలో నిరుద్యోగ వ్యవస్థ పెరిగిపోయి కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో ప్రజల ఐక్యతను దెబ్బతీసి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఇందుకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యమై పెద్ద ఎత్తున మహాసభలలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ పాడిన వెంకటరమణ ఇమ్మానియేల్ పెంచలయ్య విజయమ్మ సునీల్ ప్రసాద్ నాగరాజ్ నాగేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన పార్టీ భారత కమ్యూనిస్టు ( సిపిఐ) పార్టీనే

**-ఈనెల 17, 18 తేదీల్లో జరుగు గుంటూరు జిల్లా 26వ మహాసభలను జయప్రదం చేయండి**

**-నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి**

**-శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత పసుపు రైతులకు ప్రభుత్వం ఇస్తానన్న నష్టపరిహారాన్ని చెల్లించాలి**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్**

**సామాన్యులపై పన్నుల భారం పెరుగుతుంటే బడ కంపెనీలకు మాత్రం పన్ను మినహాయింపులు కేటాయిస్తున్న మోడీ సర్కార్**

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య**

అక్షర విజేత మంగళగిరి:
దేశ భవిష్యత్తుకు ఆశ కిరణం ఎర్రజెండా యేనని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఎర్రజెండా ఎప్పుడూ ముందుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం దుగ్గిరాల మండల మహాసభ పెద్దవడ్లపూడి గ్రామం చైతన్య నగర్ లో గల సాయిబాబా గుడి ప్రాంగణంలో జరిగింది. ముందుగా రేవేంద్రపాడు సెంటర్లో ఎర్రజెండాను పఠాన్ రషీద్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ మహాసభలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పలు విప్లవ గేయాలను ఆలపించారు. ఈ మహాసభకు యార్లగడ్డ శివయ్య అధ్యక్షత వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశ ప్రజల ఔన్నత్యం కోసం ప్రగతి కోసం పీడిత ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిందని జంగాల గుర్తు చేశారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను చేసి రైతుల ఉద్యమాలకు తలవొగ్గి వాటిని వాపస్ తీసుకున్న మోడీ బుద్ధి మారలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతులకు ప్రభుత్వం ఇస్తానన్న నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని జంగాల డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో నరేంద్ర మోడీ సర్కార్ విఫలం చెందిందని ఆయన అన్నారు. దేశంలో దళితులు ఆదివాసీలు, మైనార్టీలు బీసీలు చరిత్రలో ఎన్నడూ లేనటువంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వ దాస్టికానికి బలవుతున్నారని ఆయన అన్నారు. సామాజిక వివక్షత మోడీ ప్రభుత్వం లక్ష్యంగా మారిందని జంగాల ఆరోపించారు. దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలతో మోడీ తన పాలనను శాశ్వతం చేసుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ఆనాడు అదాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన ప్రభుత్వం నేడు మోడీ అమిత్ షాను చూసి అదాని మీటర్లను బిగిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ విధివిధానాల వల్ల ఆర్థికంగా భారతదేశం అప్పుల ఊబిలో కప్పేస్తున్నారని జంగాల ఆరోపించారు. సిపిఐ బలోపేతం ద్వారానే వామపక్షాల ఐక్యతతో సిపిఐ బలపడితేనే ప్రజలకు గాని మధ్యతరగతి వారికి కానీ చిరు వ్యాపారాలకు గాని చేనేతలకు చేతి వృత్తిదారులకు రైతులకు దళితులకు రక్షణ ఉంటుందని జంగాల అన్నారు. ఈనెల 17 ,18 తేదీలలో గుంటూరు జిల్లా 26వ మహాసభలు జరుగునున్నాయని వీటిని జయప్రదం చేయాలని జంగాల పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఎర్రజెండా కృషి మరువలేనిదని ఆయన అన్నారు. లౌకిక వాదానికి,రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి మతోన్మాద చర్యలకు ఒడిగడుతుందని చిన్ని తిరుపతయ్య మండిపడ్డారు. కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ పెత్తందారుల పక్షాన మోడీ ఊడిగం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటేనే పేదలకు న్యాయం జరుగుతుందని తిరుపతయ్య అన్నారు. సామాన్యులపై పన్నుల భారం వేస్తూ బడా కంపెనీలకు మాత్రం పన్నులు మినహాయింపులు ఇస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మహాసభ అనంతరం



నూతన కమిటీని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రకటించారు.

నూతన కమిటీ ఎన్నిక

దుగ్గిరాల మండలం నూతన కమిటీని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులుగా 10 మందిని ఎన్నుకున్నారు. దుగ్గిరాల మండల కార్యదర్శిగా సయ్యద్ కరీముల్లా, సహాయ కార్యదర్శిలుగా యార్లగడ్డ శివయ్య, ఎస్కె కరీముల్లాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట మాల్యాద్రి, మేడా హనుమంతరావు, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ముసునూరి సుహాస్, జవ్వాది సాంబశివరావు, సైకం శివయ్య, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్మికులకు వయోపరిమితి 62కు పెంచుతూ రిటైర్డ్ సందర్భంగా గ్రాజ్యేటిన్ ఇస్త జీవో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.

నగరి ఆగస్టు 12
ఆశా కార్యకర్తలకు నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోదండయ్య,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై డిమాండ్.మంగళవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్మికులకు 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాల వయసును పెంచుతూ ప్రసూతి సెలవులను 180 రోజులు పెంచుతూ,గ్రాజువిటీ పెంచుతూ జీవో నెంబర్ 94 ఇవ్వడాని ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసీ అనుబంధం చిత్తూరు జిల్లా సమితి స్వాగతిస్తున్నది.2018 వ సంవత్సరం ఆగస్టు నెలలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన వేతనాలు ఇప్పటివరకు ఇస్తున్నారు ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వ వచ్చిన తరువాత అనేక సమస్యల పరిష్కారంలో జీవోలు ఇవ్వడం శుభ పరిమాణం.ఆశలు పోరాటం చేస్తున్న సందర్భంగా ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధికారానికి వస్తే జీతాలు పెంచుతామన్నారు,ఈరోజు నిత్యవసర ధరలు పెరిగిపోతూ కుటుంబ పోషణ భారంగా మారుతున్నది ఇవ్వడం లేదు సొంత ఖర్చులతో వాళు పని చేస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న దరలకు అనుగుణంగా కార్మికుల కష్టాలను గుర్తించి జీతాలు కూడా పెంచాలని డిమాండ్ చేస్తున్నాము.అదే విధంగా ఆశా కార్మికులకు మెడికల్ ఉద్యోగస్తులకు వర్తింపజేస్తున్న ప్రభుత్వ సెలవు దినాలను కూడా ఆశలకు వర్తింపచేయాలని కోరుతున్నాము. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశాలకు వేతనాలు పెంచుతారని ఆశించాము కానీ ఇప్పటికైనా ప్రభుత్వము వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఆశా కార్మికులు ఏఎన్ఎం చేసిన వారిని డైరెక్టుగా ఏఎన్ఎం గా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఏదేమైనా కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు



తెలుపుతున్నాము.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోదండయ్య,ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరి,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉషారాణి,ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వేలన్,యేసయ్య, ముత్తు,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి,వెంకటమ్మ, జాయిస్,అన్నపూర్ణ,సెల్వి తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని PM గతి శక్తి నిధులు కేటాయించాలి

**-రాజ్యసభలో బీద మస్తాన్ రావు యాదవ్ డిమాండ్**

కావలి,
మంగళవారం న్యూఢిల్లీలో రాజ్యసభ జీరో అవర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి %ూవీ% గతిశక్తి పథకంలో తగినంత నిధులు కేటాయించాలని బీద మస్తాన్ రావు యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తూర్పు తీరంలో వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన విశాఖ%-%చెన్నై పారిశ్రామిక కారిడార్ ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ కు గతిశక్తి పథకం ద్వారా తక్కువ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.





నిధుల లోటు %-% ఆమోదాల తక్కువతనం.
దేశవ్యాప్తంగా ?11.17 లక్షల కోట్లతో 434 ప్రాజెక్టులు గుర్తించబడగా, ఆంధ్రప్రదేశ్ వాటా చాలా తక్కువగా ఉందని, 2022%-%23లో సమర్పించిన ఎనిమిది ప్రతిపాదనల్లో కేవలం రెండు ప్రాజెక్టులకు మాత్రమే ?202 కోట్లు ఆమోదించారని వివరించారు.

ప్రస్తుత ప్రాజెక్టుల వివరాలు.
2025 ఏప్రిల్ 4 నాటికి రాష్ట్రంలో 13 పోర్టు%-%జలమార్గ ప్రాజెక్టులు ?7,101.68 కోట్లతో అమలవుతున్నాయి. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ, రైలు, రోడ్లు, అమరావతి వంటి అంతర్గత మౌలిక వసతులలో పెట్టుబడులు దాదాపు లేవని తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిర్లక్ష్యం
?1.5 లక్షల కోట్ల వడ్డీరహిత రుణాల జాతీయ పథకంలోనూ, ?25,000 కోట్ల సముద్రాభివృద్ధి నిధిలోనూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేటాయింపులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్రానికి డిమాండ్
రాష్ట్రానికి మరిన్ని గతి శక్తి నిధులు కేటాయించేందుకు:
1. సమర్పించిన ప్రతిపాదనలకు వేగంగా ఆమోదం.
2. విశాఖ, మచిలీపట్నం, అమరావతిలో మల్టీమోడల్ క్లస్టర్ల అభివృద్ధి.
3. అమరావతికి కేటాయించిన ?15,000 కోట్లు గతి శక్తి ద్వారా వినియోగం.
4. గ్రామీణ కనెక్టివిటీకి ప్రాధాన్యం.

రాష్ట్ర సామర్థ్యానికి తగిన నిధులు విడుదల చేస్తే, ఆంధ్రప్రదేశ్ దేశాన్ని తూర్పు ఆసియాతో అనుసంధానించే లాజిస్టిక్స్ హబ్‌గా ఎదుగుతుందని బీద మస్తాన్ రావు యాదవ్ అన్నారు.

## కోరుమిల్లిలో స్వామిత్వ సర్వే అవగాహన సమావేశం...

అక్షర విజేత కపిలేశ్వరపురం
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వామిత్వ సర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఈఓ పీఆర్‌డీ రాయుడు మోహన్, స్వామిత్వ సర్వే నిర్వహణ విధానాన్ని



వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి దస్తావేజులు, పట్టాల నకళ్లు సేకరించి, ఆస్తి పరిమాణాలకు అనుగుణంగా కొలతలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 75 ఇళ్ల కొలతలు పూర్తి చేసి, సర్వేను త్వరితగతిన ముగించాలని కోరారు. జిల్లాలో మొత్తం 28 పంచాయతీలు ఈ సర్వే కోసం ఎంపికయ్యాయని, ఆగస్టు 1 నుండి ప్రారంభమైన ఈ ప్రక్రియ అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తవుతుందని తెలిపారు. సర్వే పనులు జేసీ పర్యవేక్షణలో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, కార్యదర్శి కామేశ్వరరావు, సర్వేయర్ ప్రశాంత్, డిజిటల్ అసిస్టెంట్ గోపిచందు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నివారణ షురూ

**-పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వివిఎస్.సౌందర్య,**

**-పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందజేసిన వైద్య సిబ్బంది**

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగుల నివారణ కానున్నందున ఈ సదుపాయాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వివిఎస్.సౌందర్య విజ్ఞప్తి చేశారు.జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగామండలంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు





మంగళవారం ఆమె వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సౌందర్య మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14955 పిల్లలు ఉండగా 14581 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు, కళాశాలలు సహా ఐటిఐ లో 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఇందులో గైర్హాజరైన పిల్లలకు తదుపరి 20 తేదీన నిర్వహించే కార్యక్రమంలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందజేస్తారని వైద్యులు డాక్టర్ సౌందర్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ డి.నెహ్రూ,ఆరోగ్య పర్యవేక్షకులు (హెచ్ ఎస్) నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, సమయవంతుల రెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.జాన్ ప్రసాద్,అధ్యాపకులు పి.నానాజీ, సిహెచ్.సతీష్ ఉపాధ్యాయులు ఐటిఐ ప్రిన్సిపల్ వి.నాగేశ్వరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కుమ్మరి లోవ రెవెన్యూ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం....



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం కుమ్మరిలోవ నందు వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో గ్రామాలకు చెందిన రైతులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం ని మంగళవారం నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో ముఖ్యంగా, పంట వేసిన ప్రతి రైతు( సొంత రైతు కౌలు రైతు ) పంట నమోదు తప్పనిసరిగాచేయించుకోవాలని, ప్రభుత్వం వారు రైతులకు అందజేసే ప్రతి పథకం పంట నమోదు మీదే ఆధారపడి ఉంటుందని, పంటల భీమా,పంట రుణాలు, అన్నదాత సుఖీభవ, ధాన్యం కొనుగోలు, ఎరువులు విత్తనాలు పురుగుమందులు, అన్నీ కూడా పంట నమోదు చేసిన రైతుకు మాత్రమే వర్తిస్తాయని వ్యవసాయ అధికారులు తెలియజేశారు, అలాగే కవులు చేస్తున్న ప్రతి రైతు కూడా పంట నమోదు పత్రం ( కౌలు కార్డులు) తప్పనిసరి అని తెలియజేసియున్నారు, వరి నారుమడి యాజమాన్యం, వరి ప్రధానాపలంలో నాట్లు వేసే సమయంలో, సూటి ఎరువులు వాడుకుని, 10-15 కేజీ ల పో టాస్ ఎరువును పంటదమ్ములో వాడుకోవడం వలన, రేపు గరుకు భారీ బెలుసుతనం పురుగులు పురుగులు ఆశించకుండా ఉంటాయని తెలియజేశారు, ఆఖరి దమ్ములో ఎకరానికి, మూడు బస్తాలు సూపరు లేదా ఒక బస్తా డి ఏ పి ,, మరియు 35 కేజీల యూరియాను వేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలియజేశారు, అలాగే ప్రభుత్వం వారు వంద శాతం రాతిపై వరి గట్లపై కందులను వేసుకోవడానికి, సర్పంచ్ గారి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా పంపిణీ చేసి గట్లపై నా టించడం జరిగి ఉన్నది. జక్కన లోవరాజు, జక్కన గంగరాజు గేదల కృష్ణమూర్తి రైతులు కు రాగి విత్తనములు పంపిణి చేయడం జరిగినిది ,జక్కన రామునాయుడు మరియు రైతులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కేవీ శివకుమారి, మరియు ఉద్యానవన శాఖ అసిస్టెంట్ భవాని, తదితరులు పాల్గొన్నారు

